స్కూల్ బ్యాగుల పంపిణీ

జైపూర్, జనవరి 10: మండలంలోని మిట్టపల్లిలో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మంచిర్యాలకు చెందిన మాధవ సేవ సమితి చారిటబుల్ ట్రస్ట్ వారు 47 స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షల నిమిత్తం రెండు పల్స్ మీటర్లు, ఒక థర్మామీటర్, పీపీఈ కిట్ తో పాటు కొన్ని మందులను అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి రవీందర్,ప్రధానోపాధ్యాయుడు వేదాంతం విశ్వప్రసాద్, చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి రేవల్లి బాపూజీ, సభ్యులు కిరణ్, పెంట శ్రీనివాస్, మాదాసు మహేందర్, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి నూక సునీత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భీమదేవర జెండా పండుగ

కోటపల్లి, జనవరి 10 : కోటపల్లి మండలం ఎసన్వాయి గ్రామంలో భీమదేవర జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. కొలావర్ సేవా సంఘం మండల ప్రధాన కార్యదర్శి బండి రమేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భీమదేవర జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు ఏలాది ప్రహ్లద్, పసుల లక్ష్మణ్, నాయిని లచ్చన్న, బండి మధునయ్య, పసుల చంద్రయ్య, ఏలాది రమేశ్, నాయిని పవన్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

షీటీమ్‌పై అవగాహన

లక్షెట్టిపేట, జనవరి 10: పట్టణంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో షీటీంపై విద్యార్థులకు ఎస్ఐ ఓబులమ్మ బుధవారం అవగాహన కల్పించారు. వేధింపులకు గురైతే వెంటనే షీటీం పోలీసులకు ఫిర్యాదు చేయాలని లేదా 100 నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీటీం సిబ్బంది శ్రావణ్‌కుమార్, విద్యాలయ ప్రత్యేకాధికారి కవిత, సిబ్బంది ఉన్నారు.

ఆన్‌లైన్ నమోదు

బెల్లంపల్లి, జనవరి 10: బెల్లంపల్లిలో ఇప్పటివరకు 10,348 ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తులను ఆన్‌లైన్ నమోదు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ భుజంగరావు తెలిపారు. మొత్తం 17,559 దరఖాస్తులు రాగా 15,302 దరఖాస్తులు అభయహస్తం, 2257 ఇతర దరఖాస్తులు వచ్చాయి. 13 మందితో పాటు మరో 15 మంది ఆపరేటర్లు విధులు నిర్వర్తిస్తున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

By This deed I, the under singned **HAJIYANI SHERALI KAJIMOHAMED S/o.HAJIYANI KAJIMOHAMED ALIRAJALI,** Mother name **HAJIYANI RUKSHANABEN KAJIMOHAMED** R/o. H.No.5-6-97/Z-7, Kachi colony, Mdl:Nirmal Urban, Dist. Nirmal, T.S. have changed my name to **SHERALI HAJIYANI S/o.KAJIMOHD HAJIYANI** Mother Name **HAJIYANI RUKSHANABEN** for all future purpose.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

GST 5% వర్తించును

91827 77676, 91827 77679

91827 77671, 91827 77677

చైనా మాంజా విక్రయించవద్దు

• వ్యాపారులకు అటవీ శాఖ అధికారుల హెచ్చరిక • పతంగుల దుకాణాల్లో తనిఖీలు

చెన్నూర్ : తనిఖీ చేస్తున్న అటవీశాఖ అధికారులు

దండేపల్లి : చైనామాంజా నిషేధంపై విద్యార్థులు అవగాహన కల్పిస్తున్న అధికారులు

బెల్లంపల్లి పట్టణంలో..

చెన్నూర్, జనవరి 10: పతంగులను ఎగుర వేసేందుకు చైనా మాంజాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెన్నూర్ ఫారెస్ట్ రేంజ్ అధికారి శివకుమార్ అన్నారు. చెన్నూర్‌లోని పలు దుకాణాల్లో బుధవారం తనిఖీలు నిర్వహించి, యజమానులకు అవగాహన కల్పించారు. పతంగులను ఎగుర వేసే చైనా మాంజాతో పక్షులు, జంతువులు, మనుషులకు ప్రమాదం కలిగి ప్రాణహాని కలుగుతుందన్నారు. దీంతో ప్రభుత్వం చైనా మాంజాను నిషేధించిందని తెలిపారు. ఎవరైనా చైనా మాంజాను విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారులు ఎన్ వెంకటి, డీ బాలకృష్ణ, బీట్ అధికారులు రవీందర్, జ్యోతి, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

కాసిపేటలో..

కాసిపేట, జనవరి 10 : చైనా మాంజా అమ్మినా, వాడినా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ ప్రవీణ్ నాయక్ హెచ్చరించారు. బుధవారం కాసిపేట మండలంలోని కొండాపూర్ యాపలో ఫారెస్ట్ రేంజర్ సుభాష్ ఆదేశాలతో పతంగులు విక్రయ షాపుల్లో ఫారెస్ట్ అధికారులు తనిఖీ చేపట్టారు. చైనా మాంజ మెడకు కోసుకొని మంచిర్యాలలో చనిపోయిన సంఘటనలున్నాయని వివరించారు. ఈ తనిఖీలో ఎఫ్‌బీవోలు కుమార స్వామి, సురేశ్ పాల్గొన్నారు.

బెల్లంపల్లిలో..

బెల్లంపల్లి, జనవరి 10:నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే చర్యలు తప్పవని అటవీ బీట్ అధికారులు శంకరయ్య, బీ.రవి హెచ్చరించారు. పట్టణంలోని బజార్ ఏరియాలో ఏర్పాటు చేసిన మాంజా దుకాణాలను వారు తనిఖీ చేశారు. నిషేధించిన చైనా మాంజాని విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దండేపల్లిలో..

దండేపల్లి, జనవరి10: చైనామాంజా విక్రయిస్తే చర్యలు తప్పవని పోలీసు, అటవీశాఖ అధికారులు హెచ్చరించారు.దండేపల్లి మండల కేంద్రంతో పాటు తాళ్లపేట, మేదరిపేట కిరాణా దుకాణాల్లో పోలీసు, అటవీశాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. తాళ్లపేట జడ్పీ ఉన్నత పాఠశాల, మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయంలో చైనామాంజా ద్వారా కలిగే నష్టాలపై అవగాహన కలిగిస్తూ విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు పోచమల్లు, ప్రమోద్‌కుమార్, ఎఫ్ఎస్వోలు హన్మంతరావు, ఎఫ్‌బీవోలు అనిత, సాగర్, అనిల్ ఉన్నారు.

కాసిపేటలో..

మంచిర్యాల మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్‌ల రాజీనామా

మంచిర్యాలటౌన్, జనవరి 10: మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వైస్‌చైర్మన్ గాజుల ముఖేశ్‌గౌడ్ తమ పదవులకు రాజీనామా చేశారు. మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య బుధవారం తన రాజీనామా పత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. మరోవైపు మున్సిపల్ వైస్‌చైర్మన్ ముఖేశ్‌గౌడ్ తన రాజీనామా పత్రాన్ని మంగళవారం రాత్రి కలెక్టర్‌కు అందజేశారు. గత నెల 15న మంచిర్యాల మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్‌పై మెజార్టీ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. మంచిర్యాల మున్సిపాలిటీలో 36 మంది కౌన్సిలర్లు ఉండగా అందులో 26 మంది సంతకాలు చేసిన నోటీసు కాపీని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌కు అందజేశారు. దీంతో ఈ నెల 11న సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. అవిశ్వాస తీర్మానానికి ముందే చైర్మన్, వైస్‌చైర్మన్ తమ రాజీనామాలను అందజేశారు.

నేడు అవిశ్వాస తీర్మానం

మంచిర్యాల మున్సిపల్ అవిశ్వాస తీర్మానాన్ని గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. 11.30 గంటలకు చైర్మన్‌పై, 12 గంటలకు వైస్‌చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఇప్పటికే చైర్మన్, వైస్‌చైర్మన్ తమ రాజీనామాలను జిలా కలెక్టర్‌కు సమర్పించారు. డిసెంబర్ 15న 26మంది కౌన్సిలర్లు చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాన నోటీసును అందించారు. ఈ నెల 11న అవిశ్వాస తీర్మానంపై సమావేశాన్ని నిర్వహించాలని కలెక్టర్ నిర్ణయించారు. ఈ మేరకు గురువారం సమావేశాన్ని నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు.

పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

నృత్యం చేస్తున్న విద్యార్థులు

కోటపల్లి, జనవరి 10 : కోటపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ హరిత ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. పాఠశాల ముందు అందమైన రంగవల్లులు వేయడంతో పాటు విద్యార్థినుల ఆట పాటలు అలరించాయి. పాఠశాలలో పిండి వంటలను విద్యార్థినులు, ఉపాధ్యాయులు పిండి వంటలు తయారు చేసే విధానంపై విద్యార్థులకు వివరించారు. పాఠశాల క్రీడా మైదానంలో గాలిపటాలు ఎగుర వేస్తూ ఉపాధ్యాయులు, ఉత్సాహంగా గడిపారు. పాఠశాలలో ముందుగా వచ్చిన సంక్రాంతి సంబురాలు పాఠశాల విద్యార్థినులను ఆకట్టుకున్నాయి.

మధ్యాహ్న భోజనం తనిఖీ

జైపూర్, జనవరి 10: జైపూర్ మండల కేంద్రంలో గల కస్తూర్బా పాఠశాలలో బుధవారం ఎంపీడీవో సత్యనారాయణ మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ మంచిర్యాల వారి ఆదేశాల మేరకు పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మెనూను పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందజేయాలని ప్రధానోపాధ్యాయురాలు ఫణిబాలకు ఎంపీడీవో సూచించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

ప్రతిభ చాటిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ రిన్సీ

మంచిర్యాల అర్బన్, జనవరి 10 : పట్టణంలోని కార్మల్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థులు వివిధ రంగాలలో ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ రిన్సీ బుధవారం తెలిపారు. కేరళ త్రిషూర్‌లో విద్యా అకాడమీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో డిసెంబర్ 27, 28, 29 తేదీల్లో జరిగిన ఇండియన్ స్పేస్ సైన్స్ ఒలింపియాడ్ 2023 ఫైనల్ లెవల్ మూడు రోజుల క్యాంపులో 9వ తరగతి విద్యార్థి పొన్నాల హేమంత్ సీనియర్ కేటగిరీలో పాల్గొని వందమార్కులకు గాను 84 మార్కులు సాధించాడని, డిసెంబర్ 24న గచ్చిబౌలీలో జరిగిన కూచిపూడి నృత్యంలో రాష్ట్ర ప్రతిభ కనబర్చి అవార్డు, ప్రశంసా పత్రాలు అందుకున్నారన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

గుట్టలను తవ్వి బండను తరలిస్తున్న ట్రాక్టర్ల అడ్డగింత

కాసిపేట, జనవరి 10 : కాసిపేట మండలంలోని రొట్టెపల్లి గ్రామ పంచాయతీ శివారులోని నర్సింగరావు చెరువు సమీపంలో ఉన్న గుట్టలను తవ్వి అక్రమంగా బండ రాళ్లను ట్రాక్టర్లలో తరలిస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. ఏజెన్సీ పరిధిలో ఉన్న గ్రామాల్లో గుట్టలను తవ్వద్దని ఎన్ని సార్లు చెప్పినా వినకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులకు ఫోన్ చేయగా హెచ్చరించి వదిలేయాలని, లేదంటే పట్టుకొని గ్రామ పంచాయతీలో పెడితే చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై మైనింగ్ అధికారులకు ఫోన్ చేయగా తమ పరిధి కాదని, ఫారెస్ట్ పరిధి అంటూ ఫోన్ పెట్టి మళ్లీ ఫోన్ లిఫ్ట్ చేయలేదన్నారు.

వంద శాతం అక్షరాస్యత సాధించాలి

• డీఈవో యాదయ్య

మాట్లాడుతున్న డీఈవో యాదయ్య

కన్నెపల్లి, జనవరి 10 : కన్నెపల్లిని వందశాతం అక్షరాస్యత మండలంగా తయారు చేయాలని డీఈవో యాదయ్య తెలిపారు. బుధవారం కన్నెపల్లిలో అక్షర వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోజన నిరక్షరాస్యులు అందరూ చదువు నేర్చుకుని వంద శాతం అక్షరాస్యత కలిగిన గ్రామంగా పేరు తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. చదువు రాని వారికి అమ్మ నాన్నకు చదువు పేరుతో విద్యార్థులు అక్షర వలంటీర్ల పేరుతో చదువుకున్న మహిళలు పొరుగు వారికి అక్షరాలు నేర్పాలన్నారు. ఒకరు మరో ఇద్దరికి చదువు నేర్పితే వంద రోజుల్లో గ్రామంలో అందరూ అక్షరాస్యులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, ఎంఈవో మహేశ్వర్‌రెడ్డి, జడ్పీటీసీ కొటారపు సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు రమేశ్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శారద, డీఆర్పీలు వెంకటేశ్వర్లు, సువర్ణ, అశోక్‌రావు, మహిళలు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా ప్రైవేట్ కళాశాల యాజమాన్యాల కమిటీ

అధ్యక్షుడు సాయిలును సన్మానిస్తున్న సభ్యులు

జన్నారం, జనవరి 10 : మండల కేంద్రంలోని పీఆర్టీయూ భవనంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ ప్రైవేట్ కళాశాల యాజమాన్య అసోసియేషన్(టీపీజేఎంఎస్)కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షుడు గౌరీ శంకర్ సమక్షంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బీ సాయిలు, కార్యదర్శిగా ఆర్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా సీహెచ్ వెంకట్‌రెడ్డి, బీ ప్రభాకర్‌రెడ్డి, పీ భూమేశ్ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఉమ్మడి ఆదిలాబాద్‌కు చెందిన 50 ప్రైవేట్ కళాశాలల యజమానులున్నారు.

మంచిర్యాలకు చేరిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతదేహం

సాయిభార్గవ్(ఫైల్)

గర్మిళ్ల, జనవరి 10: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గౌతమినగర్‌కు చెందిన నరెడ్ల సాయిభార్గవ్ (30) అమెరికాలో ఈ నెల 2న గుండె పోటుతో మృతి చెందాడు. సాయి భార్గవ్ మంచిర్యాలలోని ట్రినిటీ పాఠశాలలో పదో తరగతి వరకు విద్యనభ్యసించాడు. అనంతరం శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ పూర్తి చేశాడు. తర్వాత హైదరాబాద్ ఘట్‌కేసర్‌లోని కృష్ణమూర్తి కాలేజీలో బీటెక్ ఈఈఈ పూర్తి చేశాడు. అనంతరం అమెరికా వెళ్ళి బోస్టన్‌లో ఎంఎస్ విద్యనభ్యసించి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని సాధించాడు. సాయి భార్గవ్ తండ్రి మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తుండగా తల్లి గృహిణి. సాయిభార్గవ్ మృతదేహం బుధవారం మంచిర్యాలకు చేరుకోగా కుటుంబ సభ్యులు అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు.

తాళ్ల పేటలో చోరీ

దండేపల్లి, జనవరి 10: దండేపల్లి మండలంలోని తాళ్లపేటలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది.ఎస్ఐ ప్రసాద్, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం...మంగళవారం రాత్రి 9గంటలకు భోజనం చేసి ఇంట్లో అందరు పడుకున్నారు. ఉదయం 4 గంటల సమయంలో నిద్ర లేచి చూడగా బీరువా తలుపు తెరిచి ఉంది. అందులో ఉన్న 2 తులాల బంగారు చెవి కమ్మలు, రింగులు, తదితర వస్తువులు, 38 తులాల వెండి ఆభరణాలు కనిపించలేదు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తలుపులు లేపి ఇంట్లోకి ప్రవేశించి తాళం వేయకుండా ఉన్న బీరువాను తెరిచి అందులో ఉన్న బంగారు, వెండి ఆభరణాలు దొంగిలించుకుపోయారు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ ప్రసాద్, ఏఎస్ఐ పాల్ సందర్శించారు. బాధితుడు దావూద్‌ఖాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

లారీ ఢీకొని ఒకరి మృతి

మందమర్రి, జనవరి 10: మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని పాతబస్టాండ్ జయశంకర్ చౌరస్తాలో బుధవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో కుంచాల ఆంజనేయులు(44) అక్కడికక్కడే మృతి చెందాడు. మందమర్రి ఎస్ఐ చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం..మున్సిపాలిటీ పరిధిలోని దీపక్ నగర్ కాలనీకి చెందిన ఆంజనేయులు తాపీ మేస్త్రీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తన పనికి అవసరమైన సామగ్రిని తీసుకు వచ్చేందుకు ఆంజనేయులు తన ద్విచక్ర వాహనంపై యాపల్ ఏరియాకు వెళ్తూ పాతబస్టాండ్‌లో రోడ్డును దాటుతుండగా మంచిర్యాల నుంచి బెల్లంపల్లి వైపు వెళ్తున్న లారీ ఢీ కొనడంతో అక్కడికక్కడే మరణించాడు. లారీ డ్రైవర్ పారిపోయే ప్రయత్నించగా స్థానికులు అడ్డుకుని పోలీసులకు అప్పగించారు. సంఘటన స్థలాన్ని మందమర్రి సీఐ గట్ల మహేందర్ రెడ్డి సందర్శించి వివరాలు సేకరించారు. ఆంజనేయులుకు భార్య ఇద్దరు కుమారులు, కూతురున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మున్నూరు కాపులు ఐక్యంగా ఉండాలి

మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

శ్రీరాంపూర్, జనవరి 10 : తెలంగాణలో అత్యధికంగా ఉన్న మున్నూరు కాపులంతా ఐక్యతతో బలోపేతం కావాలని, రాజకీయ లక్ష్యంతోనే కుల సంఘాలు బలోపేతం అవుతాయని తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం పిలుపునిచ్చారు. బుధవారం నస్పూర్ కాలనీలోని ప్రెస్‌క్లబ్‌లో మున్నూరు కాపు సంఘం జిల్లా అధికార ప్రతినిధి భాస్కరి రాజేశం అధ్యక్షతన జిల్లా మున్నూరు కాపు కులస్తుల సర్వసభ్య ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా స్థాయి మున్నూరు కాపు సంఘం 2024 క్యాలెండర్‌ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం, యూత్ జిల్లా అధ్యక్షుడు శ్రీపతి సురేశ్‌తో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు పడాల రవీందర్, సకినాల నర్సయ్య, మైదం రామకృష్ణ, వార్డు కన్వీనర్లు గాండ్ల ఆంజయ్య, పానగంటి సత్తయ్య, బొడ్డు తిరుపతి, ఆకుల నరేందర్, ఆకుల లక్ష్మణ్, కర్నె శ్రీనివాస్, రాళ్లబండి రాజన్న, గుమ్మడి తిరుపతి, సీపతి సదయ్య, అగ్గు సాగర్, సోమిశెట్టి సాయి, పొగాకు రమేశ్, పెద్దపల్లి రామయ్య, అర్రవెల్లి రవీందర్, సిద్ధం లింగయ్య పాల్గొన్నారు.

యాదవ సంఘం ఆధ్వర్యంలో..

జన్నారం, జనవరి 10 : మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను బుధవారం తహసీల్దార్ వేణుగోపాల్‌తో పాటుగా సంఘం సభ్యులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుపతి యాదవ్, ఉపాధ్యక్షుడు వంగ శ్రీనివాస్‌యాదవ్, బైరి తిరుపతి, ప్రధాన కార్యదర్శి అంజిత్ యాదవ్, గట్టు మహేశ్, గోట్ల గోపాల్‌యాదవ్, కావటి రాజన్న, సందివేని సురక్షణ్, రాజశేఖర్, జే సత్తన్నయాద్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

సంత్ సేవాలాల్ భక్తుల పాదయాత్ర

జన్నారం, జనవరి 10 : మండల కేంద్రంలోని జగదాంబ ఆలయం వద్ద సంత్ సేవాలాల్ దీక్ష చేపట్టిన భక్తులు నార్నూర్ మండలంలోని కొత్తపెల్లిలో 11న నిర్వహించే జాతరకు మండలంలో సంత్ సేవాలాల్ దీక్ష చేపట్టిన భక్తులు స్థానిక జగదాంబ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి సేవాలాల్ విగ్రహాన్ని పల్లకిలో ఊరేగిస్తూ పాదయాత్రగా బయలు దేరారు.

హిట్ అండ్ రన్ చట్టంపై డ్రైవర్లకు అవగాహన

డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఏసీపీ సదయ్య

రామకృష్ణాపూర్, జనవరి 10: మందమర్రి ఏరియాలో జీఎం ఏ మనోహర్, బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య, మందమర్రి సర్కిల్ సీఐ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఆర్కేపీ ఓసీపీ, కేకే ఓసీపీ డ్రైవర్స్ అండ్ కాంట్రాక్టర్స్‌తో సమావేశం నిర్వహించి హిట్ అండ్ రన్ చట్టంపై బుధవారం అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్తగా ప్రవేశ పెట్టబోతున్న ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ హిట్ అండ్ రన్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ మందమర్రి ఏరియాలోని బొగ్గు టిప్పర్స్ మంగళవారం రాత్రి షిఫ్ట్‌లో 12 గంటలకు బొగ్గు రవాణాను ఆపినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపీ సదయ్య నూతన చట్టం హిట్ అండ్ రన్ చట్టంపై డ్రైవర్లకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్ఐ చంద్రకుమార్, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, కేకే ఓసీపీ పీవో రమేశ్, ఆర్కేపీ ఓసీపీ పీవో గోవిందరావు, సెక్యూరిటీ ఆఫీసర్ రవి, సీనియర్ ఇన్‌స్పెక్టర్ రమేశ్ పాల్గొన్నారు.

కోడి పందేలు ఆడితే కఠిన చర్యలు

కోటపల్లి, జనవరి 10 : సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్, కోటపల్లి ఎస్ఐ సురేశ్ హెచ్చరించారు. గతంలో కోడి పందేలు నిర్వహించిన వారికి కౌన్సెలింగ్ నిర్వహించిన పోలీసులు 9 మందిని బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కోడి పందేలు, జూదంతో జీవితాలు నాశనం అవుతున్నాయని తెలిపారు. కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి పందేలు నిర్వహించినా కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

తొమ్మిది మంది బైండోవర్

వేమనపల్లి, జనవరి 10 : కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెన్నూరు రూరల్ సీఐ విద్యాసాగర్ హెచ్చరించారు. చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా 9 మందిని బైండోవర్ చేశామన్నారు.

దండేపల్లిలో..

దండేపల్లి, జనవరి 10 : దండేపల్లి మండలంలోని వెల్గనూర్ గ్రామానికి చెందిన రౌడీ షీటర్ కొప్పుల శ్రీనివాస్‌ను తహసీల్దార్ సంధ్యారాణి ఎదుట బుధవారం రూ.1 లక్షకు బైండోవర్ చేసినట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయ, సిబ్బంది ఉన్నారు.

గంజాయి కేసులో ఇద్దరి బైండోవర్

బెల్లంపల్లిరూరల్, జనవరి 10: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సీపీ రెమా రాజేశ్వరి ఆదేశాల ప్రకారం నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా బుధవారం బెల్లంపల్లిటూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బూడిదగడ్డబస్తీకి చెందిన వాల్మీకి అమర్‌దీప్, ఆకెనపల్లి గ్రామానికి చెందిన బుడిమె నవీన్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకొని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి బైండోవర్ చేశారు. గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్న వీరు భవిష్యత్‌లో తిరిగి తప్పు చేయకుండా ముందస్తుగా బైండోవర్ చేశారు.

సింగరేణి

ఉద్యోగోన్నతి పత్రాల అందజేత

ఉద్యోగోన్నతి పత్రాలను అందజేస్తున్న మందమర్రి జీఎం మనోహర్

మందమర్రి, జనవరి 10: సింగరేణి మందమర్రి ఏరియాలో పని చేస్తున్న నలుగురు ఉద్యోగులకు ఎస్ఎల్‌పీ ఉద్యోగోన్నతి లభించగా బుధవారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీఎం ఏ.మనోహర్ ఉద్యోగోన్నతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఏఐటీయూసీ నాయకులు సాంబశివరెడ్డి, డీవైపీఎం సత్యబోస్, ఓఎస్ రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట 2 ఇంక్లైన్‌పై..

పత్రాలను అందిస్తున్న మేనేజర్ లక్ష్మీనారాయణ

కాసిపేట, జనవరి 10 : మందమర్రి ఏరియాలోని కాసిపేట 2 ఇంక్లైన్ గనిపై ఉద్యోగులకు ఎస్ఎల్‌పి సర్వీస్ లింక్‌డ్ ప్రమోషన్ ద్వారా నలుగురు ఉద్యోగులకు ప్రమోషన్ పత్రాలను గని మేనేజర్ లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, సంక్షేమాధికారి భార్గవ్ పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లపై సమీక్ష

రామకృష్ణాపూర్, జనవరి 10: మందమర్రి ఏరియా జీఎం ఏ మనోహర్ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ ఆర్కే1ఏ సమీప పాలవాగు పక్కన గల సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద జాతర ఏర్పాట్లపై అన్ని గనుల డిపార్ట్మెంట్ల అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు సలహాలు సూచనలు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం ఏ రాజేశ్వర్‌రెడ్డి, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, గుర్తింపు కార్మిక సంఘం నాయకులు సలేంద్ర సత్యనారాయణ, అక్బర్‌అలీ, దాగం మల్లేశ్, ఇతర ఉన్నతాధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సింగరేణి రిటైర్డ్ కార్మికులకు పింఛన్ పెంచాలి

మాట్లాడుతున్న రిటైర్డ్ కార్మిక సంఘం నాయకులు

శ్రీరాంపూర్, జనవరి 10 : సింగరేణి రిటైర్డ్ కార్మికులకు కేంద్ర కోలిండియా యాజమాన్యం, సీఎంపీఎఫ్ ట్రస్ట్ బోర్డు వెంటనే పింఛన్ పెంచాలని సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాంచందర్‌రావు, ప్రధాన కార్యదర్శి బానయ్య డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్ సిద్ధార్థనగర్ సీనియర్ సిటిజన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలోపాల్గొని మాట్లాడారు. 1998 నుంచి కోలిండియా లో పింఛన్ అమలు చేస్తున్నారని చెప్పారు. పింఛన్ చట్టం ప్ర కారం మూడేళ్లకోసారి సవరించి పెంచాల్సి ఉందన్నారు. 26 ఏళ్ల నుంచి ఒక్క సారికూడా రివైజ్ కాలేదన్నారు. మెడికల్ కార్డు ఏపీ, తెలంగాణాలోని అన్ని దవాఖానల్లో వర్తింపజేయాలని, తెల్ల రేషన్ కార్డు, 250 గజాల ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇంటి ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. సింగరేణి విశ్రాం కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 22న కొత్తగూడెంలో జరిగే మహా ధర్నాకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్, ఉపాధ్యక్షుడు కే బీరయ్య, సంయుక్త కార్యదర్శి ఎస్ నర్సింగ్‌రావు, కనకయ్య, ఉమాకర్, ఎస్ లక్ష్మీనారాయణ, రాజనర్సు, జయంత్‌కుమార్, కే సమ్మయ్య, రాజేశం పాల్గొన్నారు.

ఆర్కే న్యూటెక్‌పై రక్షణపై అవగాహనసదస్సు

శ్రీరాంపూర్, జనవరి 10 : శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే న్యూటెక్ గనిపై బుధవారం రక్షణపై కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో రీజియన్ సేఫ్టీ జీఎం కే హరినారాయణ గుప్తా పాల్గొని కార్మికులు గనుల్లో పాటించాల్సిన రక్షణ సూత్రాలు వివరించి అవగాహన కల్పించారు. విధి నిర్వహణలో ఉద్యోగులు రక్షణ సూత్రాలు పాటించడంలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. మానవ ప్రమేయ ప్రమాదాలు తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్మికులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ స్వామిరాజు, గని సేఫ్టీ ఆఫీసర్ కొట్టె రమేశ్ సీనియర్ పీవో పాల్ సృజన్, ఈఈ కృష్ణ, వెంటిలేషన్ ఆఫీసర్ చంద్రమౌళి, సర్వే ఆఫీసర్ పిచ్చేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాటిక ప్రదర్శన

కోటపల్లి, జనవరి 10 : మంచిర్యాల జిల్లా స్థాయిలో 'సుస్థిరాభివృద్ధి పర్యావరణం'పై భారత పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ, తెలంగాణ నేషనల్ గ్రీన్ కోర్, జిల్లా విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో కోటపల్లి మండలం పారుపల్లి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్లాస్టిక్ వినియోగంతో దుష్పరిణామాలపై నిర్వహించిన నాటిక ఆకట్టుకున్నది. ప్లాస్టిక్ బూతాన్ని తరిమేద్దాం అనే విషయం పై విద్యార్థులు లఘు నాటికను నిర్వహించగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాహుల్, డీఈవో యాదయ్య, పలువురు అధికారుల ప్రశంసలను అందుకున్నారు. నాటిక రూపకర్త అయిన పారుపల్లి పాఠశాల హెచ్ఎం, గ్రీన్ కోర్ విద్యాశాఖ కో ఆర్డినేటర్ గుండేటి యోగేశ్వర్, మార్గనిర్దేశనం చేసిన ఆర్ట్ టీచర్ కాసుల సంతోష్, విద్యార్థులు సిద్ధార్థ్, రక్షిత్, సాయిని అదనపు కలెక్టర్ రాహుల్, డీఈవో యాదయ్య, పలువురు అధికారులను అభినందించారు.

మత్తడి ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

భీమారం, జనవరి 10 : భీమారం మండల కేంద్రంలో ఉన్న ఊర చెరువు మత్తడిని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులు వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని స్థానిక యువకులు ప్రశ్నించారు. బుధవారం మండల కేంద్రంలోని ఊర చెరువు మత్తడిని పరిశీలించి అనంతరం దాని వద్దే విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా బానోత్ శ్రీనివాస్ నాయక్, ధరావత్ సుధాకర్ నాయక్ మాట్లాడుతూ.. భీమారంలో చెరువు 15 ఎకరాలు ఉందని దానిలో మూడున్నర ఎకరాలు కబ్జా చేశారని వాపోయారు. చెరువులో కోడి వ్యర్థ పదార్థాలు, పండ్ల వ్యర్థ పదార్థాలతో దుర్వాసన వెదజల్లుతుందని తెలిపారు. అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు బానోత్ అమర్ సింగ్ నాయక్, సుంకరి గోపాల్, రామల్ల రాజ్ కుమార్, కుంటల శ్రీకాంత్, రమేశ్, ధరావత్ సురేశ్, సూరం సాగర్, ఆవిడపు రవితేజ, సందనవేణి అజయ్ తదితరులు పాల్గొన్నారు.